# కోచింగ్ వర్సెస్ కోచింగ్

**దానం ఉమాదేవి**




పద్మ ఆటోవాడికి డబ్బులిచ్చి లోపలకు అడుగుపెట్టింది.

"రా పద్మా! రా! నీవన్నా వారం ముందు వచ్చావు. సంతోషం" అన్నది పద్మ చేతిలోని సూట్‌కేస్ అందు కుంటూ సుమిత్ర.

"రెండ్రోజుల్లో తమ్ముడి ఎగ్జామ్స్ అయిపోతాయి పిన్నీ. తరువాత అందరూ కలసి వస్తారు. నా ఎగ్జామ్స్ అయిపోయాయి కాబట్టి నేను ముందు వచ్చేశాను" అన్నది పద్మ.

"ఎలా రాశావు ఎగ్జామ్స్?"

"నాకైతే బాగానే రాశాననిపించింది, దిద్దేవాడికి కూడా అలాగే అనిపిస్తే మంచి మార్కులొస్తాయి. తక్కువొస్తే నా తప్పు కాదు. దిద్దేవాళ్లదే తప్పు" అన్నది పద్మ, సుమిత్ర ఇచ్చిన కాఫీ కప్పు అందు కుంటూ.

"ఆ విషయం కూడా పేపర్ మీద రాయాల్సింది" అన్నది సుమిత్ర నవ్వుతూ.

"ఇంతకూ పెళ్లికూతురేది?"

సుమిత్ర ఏదో చెపుతుండగానే రయిమని వచ్చింది జ్యోతిక.

"హాయ్ పద్మా! ఇప్పుడా రావటం. ఎగ్జామ్స్ అయిపోగానే బస్సెక్కమని చెప్పానా! నాలుగు రోజు లకు వచ్చావు" నిష్టూరమాడింది జ్యోతిక.

"ఎగ్జామ్స్ అలసట తీర్చుకుని వచ్చాను. అవును.. ఎక్కడి నుండి వస్తున్నావు షాపింగా?"

"ఊహూ! కోచింగ్‌కు వెళ్లి వస్తున్నాను"

"వారం రోజుల్లో పెళ్లి పెట్టుకొని కోచింగేమిటి? మ్యారేజ్ తరువాత కోచింగ్‌కు వెళ్లు కావాలంటే"

"ఈ కోచింగ్‌కు మ్యారేజ్ కుదిరాకే వెళ్తారు తెలుసా?"

"తమాషాగా ఉందే! ఏం కోచింగ్ అది" ఇంట్రె స్టింగ్‌గా అడిగింది పద్మ.

"అత్తగారిని లొంగదీసుకోవడం ఎలా? నీవు కూడా కోచింగ్ తీసుకో" సలహా ఇచ్చింది జ్యోతిక.

"ఇలాంటి కోచింగ్ ఉందని ఎక్కడా వినలేదే"

"కొత్తగా పెట్టారు. ఎంతమంది కోచింగ్ తీసు కుంటున్నారో తెలుసా!"

"రేపు నీతోపాటు నేనూ వస్తా"

"ఫీజు కట్టిన వాళ్లను తప్ప ఎవర్నీ లోపలకు రాని వ్వరు" అంటూ అక్కడ తమకు ఇచ్చే కోచింగ్ ఏమిటో వివరించటం మొదలుపెట్టింది జ్యోతిక.

అత్తగారిలో విభేదించకుండా, ఆవిడకు అనుకూ లంగానే మాట్లాడుతూ మాటలతో, పొగడ్తలతో ఆమెను ఉబ్బితబ్బిబ్బు చేసి ఆమెతో ఇంటెడు చాకిరీ చేయించి ఆ కోడలు చెప్పుచేతల్లో అత్త ఉండేలా చేయ టమే కోచింగ్ ఉద్దేశ్యం.

"ఈ విషయంలో అమ్మ నాకు మంచి కౌన్సిలింగ్ ఇచ్చింది. ఇంకా ఏమైనా టెక్నిక్స్ తెలుస్తాయేమోనని అమ్మే కోచింగ్‌లో చేర్పించింది" అంటున్న జ్యోతికతో ఏం మాట్లాడాలో తెలియక చూస్తూండిపోయింది పద్మ.

పెళ్లి రోజు రానే వచ్చింది. పెళ్లికొడుకు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. మగపెళ్లి వాళ్లు ఒక బస్సులో, రెండు సుమోల్లో వచ్చారు. రెండు పూటలా భోజనాలు.. వాళ్లకు మర్యాద లోపం రాకుండా చూసుకుంటు న్నారు ఆడపెళ్లివాళ్లు. జ్యోతిక అత్తగారు కలుపుగోలు మనిషి. మగపెళ్లి వాళ్లమన్న భేషజం లేకుండా అంద రితో కలివిడిగా మాట్లాడుతున్నది.

అప్పగింతల కార్యక్రమం పూర్తవ్వగానే నూతన వధువును తీసుకుని తిరుగుప్రయాణమయ్యారు. మగపెళ్లి వారు అటు నిద్రలు, ఇటు నిద్రలు అయిపో యాక మంచి రోజు చూసుకుని కూతుర్ని కాపురానికి పంపించింది సుమిత్ర. అక్కడ ఎలా మసలుకోవాలో మరీ మరీ 'జాగ్రత్తలు' చెప్పింది.

రెండ్రోజుల తరువాత కూతురికి ఫోన్ చేసింది సుమిత్ర.

"వంటపనిలో ఉన్నానమ్మా! కూర మాడిపోతు న్నది. తరువాత మాట్లాడతాలే" అంటూ ఫోన్ కట్ చేసింది జ్యోతిక.

'వంట పనిలో ఉండేదేమిటి. అత్తగారితో పని చేయించుకుంటూ కాలి మీద కాలేసుకుని కూర్చో మంటే' సుమిత్రలో టెన్షన్.

మళ్లీ ఫోన్ చేసింది కూతురికి.

"అమ్మా! నాకు చాలా పని ఉందని చెప్పాగా. కూర మాడితే మీ అల్లుడుగారు కోప్పడతారు" అంటూ మళ్లీ ఫోన్ కట్ చేసింది జ్యోతిక.

కూతురే ఫోన్ చేస్తుందని నాలుగు రోజులు ఎదు రుచూసింది సుమిత్ర. ఊహూ! లాభం లేదని మళ్లీ తనే ఫోన్ చేసింది.

"నీకు కోచింగ్ ఇప్పించింది ఎందుకు. నీవు పని చేయటానికా? తెలివి లేని దానిలా ఇంటెడు చాకిరీ చేయటం ఏమిటీ పిచ్చిదానా!"

"నేను వంట చేస్తేనే మీ అల్లుడికి నచ్చుతుందట. భార్య ప్రేమగా వండి పెడితేనే భర్త అభిమానిస్తాడట. అందుకని వంట నేర్చుకుంటున్నాను"

"ఎవరు చెప్పారు. ఇన్నాళ్లు తల్లి వండితే తిన లేదా"

"మా అత్తగారు చెప్పారు. చాలా మంచావిడ. నాకు ఇంటి పనంతా నేర్పుతున్నది"

"ఇంటెడు చాకిరీ చేయిస్తున్న అత్తగారిని మంచా విడ అంటావా? అంత మంచిదైతే ఆవిడే చెయ్యొ చ్చుగా"

"కానీ మీ అల్లుడుగారు ఒప్పుకోవటంలేదు. ఆయన నాకు అనుగుణంగా ఉండాలంటే ఆయన మాట వినాల్సిందే. సరే ఇప్పటికే ఎండెక్కింది. ఇంకా పని కాలేదు ఉంటా" అంటూ కూతురు ఫోన్ పెట్టె య్యటంతో సుమిత్ర ఆలోచనలో పడింది.

కూతుర్ని అత్తగారింటికి పంపించిన తరువాత ఒంటరి అయింది సుమిత్ర. ఆమె నోటి దురుసు భరిం చలేని భర్త ఎప్పుడో ఈమెను వదిలేసిపోయాడు. సుమిత్ర గయ్యాళితనానికి భయపడి అత్తింటివాళ్ల గడప తొక్కటమే మానేశారు.

కూతుర్ని అన్నీ పద్ధతిగా పెంచామనీ పరాయి ఇంటికి వెళ్లాల్సిన పిల్లకు పనీపాటా, మాటా మన్నన నేర్పమని చెప్పిన అత్తగారిని పట్టుకుని దులిపేసింది సుమిత్ర.

"అత్తగారింట్లో ఎలా ఉండాలో రోజూ చెబుతూనే ఉన్నాను. నీ బోడి సలహా అక్కర్లేదు" అంటూ ఘాటుగా మాట్లాడటంతో మౌనంగా ఉంది ఆమె అత్తగారు.

చేసింది.


"మా అత్తగారు చాలా మంచావిడ. నేనంటే ఎంతి ష్టమో! నీ గురించి అందరికీ ఎంత మంచిగా చెబుతుందో తెలుసా?" అన్నది జ్యోతిక.

"ఆవిడను బుట్టలో వేసుకోమంటే నువ్వే పూర్తిగా బుట్టలో పడిపోయావన్న మాట"

"నీకన్నా మా అత్తగారే నన్ను బాగా చూసుకుంటుంది. నాకేమి జాగ్రత్తలు చెప్పొద్దు. ఇష్టమైతే నాలుగు రోజులు ఉండు. లేకుంటే నీ ఇష్టం"

కూతురి మాటలతో వళ్లు మండింది సుమిత్రకు.

"నీ మంచి కోసం నేను తహతహ లాడుతుంటే నన్నే నానా మాట లంటావా?



బజార్లో కనిపిస్తే ఉండ బట్టలేక మనవరాలి భవి ష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని కోడలికి సలహా ఇచ్చింది అన సూయమ్మ. మీ బోడి సలహాలు అక్కర్లేదని విరుచుకుపడ్డ సుమిత్రను చూసి మౌనంగా వెళ్లిపోయింది అనసూయమ్మ.

భర్త వదిలేసి వెళ్లిపోయినా ఆస్తిపాస్తులన్నీ సుమిత్ర పేరునే ఉండటంతో ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు లేవు. జ్యోతికను ఎం.బి.ఏ చదివించింది.

కూతుర్ని కలసి స్వయంగా హితబోధ చేయాలని భావించి కూతురు దగ్గరకు వెళ్లింది సుమిత్ర. ఉదయం ఆరుగంటలకు నిద్రలేచి పాచిపని చేయ దంతో జ్యోతిక దినచర్య ప్రారంభమవుతుంది. ఆమె అత్తగారు మాత్రం పొద్దస్తమానం ఇరుగు పొరుగు ఇళ్లకెళ్లి కబుర్లు చెబుతుండటం చూసి వళ్లు మంటె క్కింది సుమిత్రకు.

"ఉదయాన్నే నిద్ర లేవకు"

"ఎనిమిదిన్నరకల్లా ఆయనకు క్యారేజి రెడీ కావా లిగా. లేవకపోతే ఎలా?"

"నీవు లేవకపోతే మీ అత్తగారే చేస్తుందిలే"

"ఏమీ చేయదు. ఆయన నన్నే లేపుతారు"

కూతురి సమాధానంలో ఏం చేయాలో ఆలోచిం చసాగింది సుమిత్ర.

రెండో రోజు వియ్యపురాలితో ముచ్చట్లు సంద ర్భంలో పనిమనిషి ప్రస్తావన తెచ్చింది.

"పనిమనిషి ఉందండి వదినగారూ. మొగుడికి ఒంట్లో బాగాలేదని నాలుగు నెలలు సెలవు పెట్టింది అంతే. అది నమ్మకమైన మనిషి. అయినా మన పని మనం చేసుకోవడంలో తప్పేముంది"

"పని అలవాటు లేదు అందు కని..." నసిగింది సుమిత్ర.

"చిన్నగా వస్తుందిలేండి. జ్యోతిక తెలి వైంది. మంచి పిల్ల. నా కోడలు బంగారం" అన్నది జ్యోతిక అత్తగారు శాంతమ్మ.

సుమిత్రకు ఆమె మాటలు మింగుడు పడటం లేదు. తాను కుమా రికి "ఏ జాగ్రత్త చెప్పిందో వియ్యపు రాలు ఆ జాగ్రత్తలే పాటిస్తున్నట్లు అర్థమైంది. మాటలదానిలా అత్తగారిని పీక్ చేసి ఆమె చేత ఇంటెడు చాకిరీ చేయించుకో మని కూతురికి చెబితే, శాంతమ్మ అదే 'అస్త్రాన్ని' ప్రయోగిస్తున్నట్లు అర్థమైంది.


"వేలు పోసి నీకు కోచింగ్ ఇప్పిస్తే కనీసం మీ అత్తగారి మీద అస్త్రం ప్రయో గించే ప్రయత్నం కూడా చేయవు"

చాటుగా కూతురికి మళ్లీ హితబోధ

నిన్ను కాదు అనాల్సింది. నీకు కోచింగ్ ఇచ్చిన వెధవలను అనాలి. వేలల్లో ఫీజులు తీసుకొని ఇదా వాళ్లిచ్చిన కోచింగ్. వాళ్ల ముక్కు పిండి మరీ ఫీజు వసూలు చేస్తా. నా సలహా అడిగిన రోజే నీ గడపలో అడుగుపెడతా"

కూతురి మీద కోపంతో ఆ రోజే ప్రయాణమైంది సుమిత్ర.

"వదినగారూ అప్పుడే బయల్దేరితే ఎలా? ఇంకో పది రోజులు ఉండండి" వియ్యపురాలిని బ్రతిమిలాడింది శాంతమ్మ.




"మా అత్తగారు ఎంత మంచావిడో అర్థమైందా? నువ్వెప్పుడైనా ఇంటికి వచ్చిన వాళ్లని నాల్గు రోజులు ఉండమని బ్రతిమిలాడావా?"

తల్లితో గుసగుసగా అన్నది జ్యోతిక.

తనకన్నా ఎక్కువగా తన కూతురు అత్తగారిని అభిమానించటం చూస్తుంటే ఒళ్లు మండుతున్నది సుమిత్రకు.

"నాకు అక్కడ చాలా పనులున్నాయండి" అన్నది.

తల్లికి అక్కడ క్షణం ఉండటం కూడా ఇష్టం లేదని అర్థమైంది జ్యోతికకి.

"కరెంటు బిల్లు-ఫోన్ బిల్లులు కట్టాల్సిన పని ఉందట అత్తయ్యా అందుకే అమ్మ వెళతానంటుంది. ఈసారి వచ్చినప్పుడు ఉంటుందిలెండి"

మాటవరుసకు కూడా తనను ఉండమని బ్రతిమిలాడని కూతురిపై పీకల్దాకా కోపం వచ్చింది సుమిత్రకు. క్షణం కూడా ఆగకుండా బ్యాగ్ తీసుకుని బయటకు నడిచింది.

వియ్యపురాలిని సాగనంపటానికి వీధిగుమ్మం దాకా వెళ్లింది శాంతమ్మ.

"మీరు మీ అమ్మాయికి షార్ట్ టర్మ్ కోచింగ్ ఇప్పించినట్లున్నారు. కోడలిని అదుపులో ఉంచుకోవటం ఎలా అని లాంగ్‌టెర్మ్ కోచింగ్ తీసుకున్నాను నేను"

సుమిత్రకు మాత్రమే వినిపించేటట్లు చిన్నగా అన్నది శాంతమ్మ నవ్వుతూ. అప్పటికే ఇద్దరూ వీధి గుమ్మం దాటి బయటకు వచ్చారు. వియ్యపురాలి మాటలతో పక్కనే బాంబు పడ్డట్లు ఫీలయింది సుమిత్ర. ఆమె మొహంలో నెత్తురుచుక్క లేదు. ఇన్నాళ్లూ తానే తెలివైందని అనుకున్నది కానీ తన వియ్యపురాలు తన కన్నా నాలుగాకులు ఎక్కువే చదివింది. అసలు తాను 'కోచింగ్' ఇప్పించిన విషయం ఆవిడకెలా తెలిసింది.

నోట మాట రాక చేష్టలుడిగి బొమ్మలా నిల్చున్న సుమిత్రను చేత్తో తట్టింది శాంతమ్మ.

ఆటోను పిల్చి, బిత్తరచూపులు చూస్తున్న సుమిత్రను అందులో ఎక్కించింది.

"ఇంటికెళ్లిన తరువాత తీరిగ్గా ఆలోచిద్దురు గానీ! జాగ్రత్తగా వెళ్లండి. ఇంతకూ ఈ విషయంలో నాకెలా తెల్సాయనేగా మీ షాక్‌కు కారణం. క్వశ్చన్ పేపర్ లీకైంది" అంటూ నవ్వుతూ చెప్పి లోపలకు నడిచింది శాంతమ్మ.

సుమిత్ర మాత్రం రెండు రోజుల పాటు మామూలు మనిషి కాలేకపోయింది. ఆవిడ నిజంగానే లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకుందా? తన కూతురు ఆమె మాయలో నుండి తప్పించుకోలేదా? వీటిలో కూడా షార్ట్‌టర్మ్, లాంగ్ టర్మ్ అని రెండు రకాలున్నాయని తనకు తెలీదు. లాంగ్‌టర్మ్‌లో ఏం చెప్పారో! సాక్ష్యం లేకుండా కోడల్ని ఎలా చంపాలో చెప్పారో ఏమో? తాను కోచింగ్ ఇప్పించిన విషయం తెలిసి తన కూతురు మీద శాంతమ్మకు కక్ష పెరుగుతుందో? ఏమో?

పది రోజుల తరువాత ఒక నిర్ణయానికి వచ్చింది సుమిత్ర. జరిగిన దానికి క్షమాపణలు చెప్పి తన కూతురి మీద కోపం పెంచుకోవద్దని వియ్యపురాలిని బ్రతిమిలాడాలి.

వెంటనే కూతురి దగ్గరికి ప్రయాణమైంది. ఇంటికి వెళ్లేటప్పటికి ఎలాంటి దృశ్యం కంటపడుతుందో?



## వివేక్ పెళ్లి?

బాలీవుడ్ హీరో వివేక్ ఓబెరాయ్ త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నాడనే వార్తలు వస్తున్నాయి. గతంలో ఐశ్వర్యారాయ్‌తో ఎంతో క్లోజ్‌గా వుంటూ వచ్చిన వివేక్ ఆమెని వివాహం చేసుకుంటాడని కూడా జోరుగా వినిపించింది. కానీ ఐష్-అభిల పెళ్లి జరిగిపోవడంతో వాటికి తెర పడింది.

తాజాగా వివేక్ 'ప్రియాంక' అనే ఓ అమ్మాయిని వివాహం చేసుకోబోతున్నట్టు సమాచారం. ఓ రాజకీ
య
పార్టీకి చెందిన కుటుంబం నుంచి వచ్చిన ప్రియాంక-వివేక్‌ల పెళ్లి త్వరలోనే జరుగుతుందని సినీ జనాల ఉవాచ.

ఏమో? జ్యోతికే వంట చేస్తుంటుంది. ఎవరికీ అనుమానం రాకుండా గ్యాస్ లీక్ చేస్తారేమో? ప్రయాణం చేస్తున్నంత సేపు ఒకటే టెన్షన్.

బస్ దిగి పరుగులాంటి నడకలో కూతురి ఇంట్లోకి అడుగుపెట్టిన సుమిత్ర తన కళ్లను తాను నమ్మలేకపోయింది.

శాంతమ్మ వంట పనిలో ఉన్నది. కూతురూ - అల్లుడూ హాల్లో టీవీ చూస్తూ ఏదో మాట్లాడుకుంటున్నారు. పనిమనిషి బట్టలుతుకుతున్నది.

తల్లిని చూడగానే జ్యోతిక లేచి వచ్చి ఆమె చేతిలోని బ్యాగ్ అందుకుంది.

"రండి వదినగారూ" వంటింట్లో నుండే ఆహ్వానించింది శాంతమ్మ.


"బాగున్నారా" అల్లుడి పరామర్శ.

తన కూతురు హాయిగా టీవీ చూస్తుంటే అత్తగారు వంట చేయటమేమిటి? తాను ఏదో ఊహించుకుంటూ వచ్చింది. ఇక్కడ సీను వేరేగా ఉంది.

సుమిత్రకు అంతా అయోమయంగా ఉంది.

"ఎండలో వచ్చేటప్పటికి కళ్లు బైర్లు కమ్మినట్లున్నవి వదినగారు. చల్లని నీళ్లు తాగితే కాస్త కుదుట పడతారు" అన్నది శాంతమ్మ సుమిత్రకు మంచినీళ్ల గ్లాసందిస్తూ.

గటగటా నీళ్లు తాగిందే కానీ సుమిత్రకు అంతా అయోమయంగానే ఉన్నది. శాంతమ్మ కూడా ఏమీ ఎరగనట్లుగా వియ్యపురాలి క్షేమసమాచారాలు అడిగింది.




మధ్యాహ్న భోజనానంతరం శాంతమ్మ వంటరిగా దొరికింది సుమిత్రకు.

"మీకేమైనా కోపం ఉంటే నా మీద తీర్చుకోండి. నా కూతురు మంచిది. నా పెంపకంలో పెరిగినా నీ బుద్ధులు రాలేదు. అత్తగారిని పనిమనిషిలా చూసుకో అంటూ కోచింగ్‌లిప్పించినా ఆ సూత్రాలు దాని మైండుకెక్కించుకోలేదు. నా తప్పుకు నా కూతుర్ని శిక్షించొద్దు" అంటూ వియ్యపురాలిని ప్రాధేయపడింది సుమిత్ర.

"నా కోడలు నిజంగా మంచి పిల్లే. జ్యోతిక మీద నేను చూపించే ప్రేమంతా నిజమైందే. నాటకం కాదు. నేనెక్కడా కోచింగ్ తీసుకోలేదు. అప్పగింతలైన తరువాత మీరు మీ అమ్మాయికి మరీమరీ చెబుతున్న 'కోచింగ్' విషయాలు జాగ్రత్తలు అటుగా వచ్చిన నా చెవిన పడ్డాయి. ఆ క్షణం నేను షాకయ్యా. తండ్రి బాధ్యతలు మరిచి వెళ్లిపోయిన నేపథ్యంలో పెరిగిన పిల్ల కాబట్టి, మంచీ - చెడు తెలుసుకుని ఒద్దికగా ఉంటుందన్న అభిప్రాయంతో, కట్నం ఆశించకుండా మీ అమ్మాయిని నా కోడలుగా చేసుకున్నాను. కూతుళ్లు లేని నేను కోడలినే కూతురుగా చూసుకోవాలనుకున్నాను కానీ మీ మాటల ప్రభావంతో మీ అమ్మాయి ఎలా ప్రవర్తిస్తుందోనని భయపడ్డా. జ్యోతిక కాపురానికి వచ్చేదాకా నా మానసిక స్థితి వర్ణనాతీతం. జ్యోతిక మంచమ్మాయి. ప్రేమగా చూస్తే చాలు. అత్తాకోడళ్ల మధ్య ఆప్యాయత, అనురాగం ఉండాలి. అంతేకానీ పెత్తనం ఎవరిది అన్నది కాదు. అత్తగారికి కోడలు చేసినా కోడలికి అత్తగారు చేసినా ఆప్యాయతతో చేయాలి. నేను అనుభవించిన వ్యథ మీకు తెలియాలనే మీతో అట్లా మాట్లాడాను"

వియ్యపురాలితో చెప్పిం ది శాంతమ్మ.

ప్రాక్టికల్‌గా తన తప్పు తనకు తెలిసేలా చేసినందుకు ఆమెను అభినందించింది సుమిత్ర. తనను మన్నించమని మనస్ఫూర్తిగా వేడుకున్నది.

"మీలాంటి అత్తగారు దొరకటం నా కూతురు చేసుకున్న అదృష్టం"

మనస్ఫూర్తిగా వియ్యపురాలిని అభినందించింది సుమిత్ర.

## కాబోయే సూపర్ స్టార్?

రిషీ కపూర్ కొడుకు రణబీర్ కపూర్ ఇప్పటిదాకా తనదంటూ చెప్పుకోదగిన హిట్టు ఏదీ లేదు. అయితే ఇటీవల వచ్చిన 'రాజ్‌నీతి' సినిమా మాత్రం అతడికి మంచి పేరే తెచ్చింది. ఎంత పేరంటే ఈ సినిమాలో అతడి టాలెంట్ చూసి ప్రముఖ దర్శకుడు యష్‌చోప్రాలాంటి వాడే కాబోయే సూపర్ స్టార్ లక్షణాలు రణబీర్‌లో వున్నాయి అంటూ పబ్లిక్‌గా చెప్పాడు. ఒకప్పుడు రణబీర్ తండ్రి రిషీకపూర్ బిజీ బిజీగా వున్న హీరో అయినప్పటికీ సూపర్ స్టార్ అని మాత్రం అనిపించుకోలేదు. మరి కొడుకు ఆ ఘనత సాధిస్తాడేమో!

